DD9 వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, ఫిబ్రవరి 9, 2026

# భద్రాద్రిలో అంగరంగ వైభవంగా గోదావరి నదీహారతి

- భాను సప్తమి వేళ భక్తిపారవశ్యంలో మునిగిన గోదావరి తీరం
- జై శ్రీరామ నామస్మరణతో మారుమోగిన కరకట్ట
- భక్తులకు కనువిందు చేసిన 108 దీపాల వెలుగులు

10లో







## శీను బాబు ఎంటరైతే
# సీటు మనదే

2లో

### మంథని కాంగ్రెస్‌లో ఆయన కంటూ ప్రత్యేక స్థానం

- ప్రజల్లో చొచ్చుకు పోయే స్వభావం తండ్రి నుండి అవపోసన పట్టాడు
- తమ్ముడు తన వాడైన పార్టీలో ఆలస్యంగా గుర్తింపు
- ఆయనా సరే అన్నకోసం అహర్నిశలు శ్రమించాడు
- విజయంలో కీలక పాత్ర పోషించాడు
- శీను బాబు చెప్పేదంటే వార్ వన్ సైడే
- దూకుడు రాజకీయాలకు తావివ్వాడు
- వ్యూహాత్మకంగా ముందుకెళ్లడంలో దిట్ట

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ నుండి కీలక పాత్ర పోషించి,మాజీ స్పీకర్ గా అందరివాడు గా పేరు గాంచిన "దుద్దిళ్ల శ్రీపాదరావు"తనయులుగా తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో తమ దైన ముద్ర వేసుకున్న నాయకులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శ్రీను బాబు తండ్రి తగ్గ తనయులుగ మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించారు.. ఆస్తులు కానీ ఆనవాళ్లు గానీ వారసత్వం ద్వారా సంపాదించుకోవచ్చు కానీ రాజకీయం అంటే ఎవరికి పడితే వారికి రాదు, ప్రత్యకంగా స్థానాన్ని తయారు చేసుకోవాలి లేదంటే రాజకీయాల్లో మనుగడ ఉండదు.. అలాంటిది శ్రీధర్ బాబు, శ్రీను బాబు ఇంకో 100 ఏళ్లు స్థానాన్ని ఇప్పుడే తయారు చేసుకున్నారు. కార్యకర్తలతో మమేకమై.. నిత్యం ప్రజల మనిషిగా శీనుబాబు వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ అందరి మన్ననలను పొందుతూ నిత్యం వార్తల్లో నిలుస్తుంటారు. ఇన్నాళ్లు అన్నకు తమదైన శైలిలో రాజకీయాల్లో వ్యూహ ప్రతి వ్యూహాలకు పదును పెట్టి అహర్నిశలు అన్న కోసం శ్రమించిన శ్రీనుబాబు అన్న విజయంలో కీలక పాత్ర పోషించారు.. కష్టాన్ని గుర్తించిని పార్టీ అధిష్టానం శీను బాబుని ఈ మధ్య కాలంలోనే రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించింది.. ఈ క్రమంలో మునిసిపల్ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ లో గట్టిగా వినిపించే పేరు శీను బాబు.. శీను బాబు ఎంటరైతే సీటు మనదే అని ప్రచారం బాగా జరుగుతున్న నేపథ్యంలో మంథని నియోజక వర్గంలో శీను బాబుని తట్టుకోవడం ప్రత్యర్థులకి బాగా టఫ్ గా మారింది అని చెప్పాలి.. - మంథని, (డిడి 9 వార్త)

## ప్రజల ప్రాణాలు పోతున్న
# పట్టించుకోరా!

- రైల్వే ట్రాక్ దాటడానికి ప్రాణాలు కోల్పోతున్న మండల వాసులు
- ఇప్పటికైనా అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడండి

### చలనం లేని రైల్వే అధికారులు



అయ్యా రైల్వే అధికారులారా,మండల ప్రజాప్రతినిధులారా... జర మమ్మల్ని పట్టించుకోండి.మా మొర ఆలకించి అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడండి అంటూ బోనకల్ మండల ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,వైరా,జగ్గయ్యపేట ప్రధాన రహదారిపై నిర్మిస్తున్న రైల్వే వంతెన నిర్మాణంతో బోనకల్ మండలం రెండుగా చీలిపోవాల్సివచ్చింది. రైల్వే గేటుకు ఉత్తరాన ఉన్న 18 గ్రామాల ప్రజలు గేటు దాటేందుకు నానా అవస్థలు పడాల్సివస్తోంది.మండల కేంద్రానికి రావాలంటే అనేక ఇబ్బందులు పడుతు తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్న పరిస్థితులు నెలకొన్నాయి. బోనకల్, (డిడి9 వార్త)

6లో

## కాంగ్రెస్ తోనే
# అభివృద్ధి సాధ్యం

- అభ్యర్థులను గెలిపించండి.. పట్టణాన్ని అభివృద్ధి చేస్తా
- హస్తం గుర్తుకే ఓటు..అభివృద్ధి నా బాధ్యత
- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

4లో





దుద్దిళ్ల శ్రీపాదరావు

# శీను బాబు ఎంటరైతే సీటు మనదే

## మంథని కాంగ్రెస్ లో ఆయన కంటూ ప్రత్యేక స్థానం



- ప్రజల్లో చొచ్చుకు పోయే స్వభావం తండ్రి నుండి అవపోసన పట్టాడు
- తమ్ముడు తన వాడైన పార్టీలో ఆలస్యంగా గుర్తింపు
- ఆయనా సరే అన్నకోసం అహర్నిశలు శ్రమించాడు
- విజయంలో కీలక పాత్ర పోషించాడు
- శీను బాబు చెప్పేడంటే వార్ వన్ సైడే
- దూకుడు రాజకీయాలకు తావివ్వాడు
- వ్యూహాత్మకంగా ముందుకెళ్లడంలో దిట్ట



**మంథని, ఫిబ్రవరి 08 (డిడి 9 వార్త):** మంథని రాజకీయాల్లో ఇప్పుడు బలంగా వినిపిస్తున్న మాట —— "శీను బాబు దిగితే పీఠం కొట్టాల్సిందే". టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు ఎన్నికల సమయంలో మంథనిలో అడుగుపెడితే, అది ఏ ఎన్నికైనా సరే కాంగ్రెస్ కైవసం కావాల్సిందే అన్న నమ్మకం పార్టీ శ్రేణుల్లో కనిపిస్తోంది.

### ఎన్నికలంటే పూర్తి స్థాయి ఫోకస్

ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నాటి నుంచే మంథని నియోజకవర్గంపై శీను బాబు ప్రత్యేక దృష్టి సారిస్తారని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. వార్డు స్థాయి నుంచి మండల, నియోజకవర్గ స్థాయి వరకు అన్ని అంశాలను దగ్గరుండి పర్యవేక్షిస్తూ ప్రచార ప్రణాళికలను అమలు చేయడంలో ఆయన చురుకుదనం స్పష్టంగా కనిపిస్తుందని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు.

### గ్రౌండ్ లెవెల్ వ్యూహాలే బలం

ఇంటింటి ప్రచారం, బూత్ స్థాయి నిర్వహణ, కార్యకర్తల సమన్వయం, ప్రజా సమస్యలపై తక్షణ స్పందన వంటి అంశాల్లో శీను బాబు తనదైన శైలిలో ముందుకు వెళ్తారని పేర్కొంటున్నారు. ప్రత్యర్థి పార్టీల కదలికలను ముందుగానే అంచనా వేసి, దానికి తగిన వ్యూహాలు రూపొందించడం ఆయన ప్రత్యేకతగా మారిందని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.


### కేడర్‌లో ఉత్సాహం

యువత, మహిళలు, పార్టీ కేడర్ ను ఉత్సాహపర చడంలో శీను బాబు కీలక పాత్ర పోషిస్తారని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. ఎన్నికల సమయంలో ఆయన మంథనిలో ఉండటం వల్ల కార్యకర్తల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, ప్రచారం మరింత వేగం పుంజుకుంటుందని అంటున్నారు.


### కాంగ్రెస్ గెలుపే లక్ష్యం

మంథని పట్టణం నుంచి గ్రామాల వరకు స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన, నాయకులతో సన్నిహిత సంబంధాలు, ఫీడ్ బ్యాక్ ను వెంటనే పైస్థాయికి తీసుకెళ్లే సామర్థ్యం శీను బాబుకు అదనపు బలంగా మారింది. అందుకే ఎన్నికల వేళ ఆయన రంగంలోకి దిగితే ఫలితం కాంగ్రెస్ కు అనుకూలంగా మారుతుందనే విశ్వాసం బలపడుతోంది. రాబోయే ఎన్నికల నేపథ్యంలో మంథనిలో శీను బాబు చొరవ మరోసారి రాజకీయ చర్చకు కేంద్రంగా మారనుందని స్థానిక వర్గాలు భావిస్తున్నాయి.









# ప్రపంచంలోనె... ఘనకీర్తిమేడారం...!!

- ఆదివాసీ సంస్కృతి,,సంప్రదాయం ఉట్టిపడేల ఉంది,,
- ప్రపంచదేశాలు అభినందించిన సమ్మక్క సారలమ్మ జాతర,,
- భక్తులకానులకలు సంచలనమే,,
- జాతర ముగిసినా,,ఇప్పటికి ఇసుక వేస్తిరాలని లక్షలాది,,,
- ఆదివారం అంతుభట్టని భక్తులు ప్రవాహం,,,



**ఏటూరునాగారం క్రైం**
**డిడి9 వార్త ఫిబ్రవరి 08**

మహజాతర ప్రపంచంలోనే ఘనకీర్తీ చాటింది,,ఇప్పటికి ఇసుకవేస్తె రాలనివిధంగా భక్తులు వస్తున్నారు,,మహజాతర నాలుగురోజులు అంగరంగ వైభవంగా జరిగింది తెలంగాణా ప్రాంతం నుండి పొరుగూరాష్టాల నుంచి ,,దేశవిదేశాల నుంచి ప్రముఖులు,,ప్రపోసర్లు ,,ఆర్టీసి బసులలో లక్షల్లొ వచ్చారు ఈనాలుగు రోజులపాటు జరిగిన మహజాతరకు పట్టుజాలని జనం వచ్చారు,,ఇప్పటికి జాతర ముగిసినప్పటికి భక్తులు మాత్రం తరగకుండా వస్తున్నారు మహజాతరకు లక్షల్లొ వచ్చేది జాతరముగిసాక మేడారంలొ అంతా జనసంచారం లేకుండా ఉండేది అలాంటిది ఇప్పుడుమాత్రం జాతరముగిసినా ఇసుకవేస్తెరాలనివిధంగా ఉన్నారు ఈ ఆదివారం అయితె లక్షలాదిమంది ఇసుక వేస్తెరాలనివిధంగా వచ్చారు గద్దెలనిండా పోటెత్తిపోయరు,,జంపన్నవాగులొ నల్లాల కింద పుణ్యస్నానాలు చేశారు,,జంపన్నవాగంతా భక్తులతొ నిండిపోయింది,,,జాతర రోడ్లన్నీ భక్తులె కనిపిస్తున్నారు, జాతర ఏరుయా ,చుట్టుపక్కల చెట్లకింద,భక్తులు విడిదిచేశారు,,ఇప్పటికి పోలీసులు పటిష్ట భద్రత చర్యలుచేపట్టారు,,జిల్లా ఎస్పి కేకన్ ,,డి ఎస్పీ రవీందర్, ఏటూరునాగారం ఏ ఎస్పి ,పస్రా సి ఐ దయకర్, నార్లాపురం ,ఎస్సై, పస్రా ఎస్సై,,తాడ్వాయి ఎస్సై జగదీష్ లు పోలీసు బలగాలను మొహరించారు,,

కోట్లాదిమంది భక్తులు హుండిలలొ వేసిన కానుకలు కోట్లలొ రావడం రాష్టంలొ కాకుండా ప్రపంచంలోనె రికార్డుసృష్టించె విధంగా సంచలనం కలిగీస్తుంది ఇంతపెద్దమొత్తంలొ కానుకలు, బంగారం,,వెండి నాణేలు,,దేశ,విదేశాల కరెన్సీ నోట్టకట్టలు హుండీలలో పడ్డాయి ,,రహదారులను దిగ్బందం అయినట్లుగా భక్తులతొ నిండిపోయింది,,పస్రానుంచి నార్లాపురం మీదిగా ప్రవేటువాహనాలు, రద్దీపెరిగింది,,తాడ్వాయిమీదుగా ఆర్టీసిబసులలో వెల్లారు,,

**సీతక్కను ప్రశంసించిన సి,ఎం**
**స్పీకర్,,,ఆర్థికమంత్రి,,,!!**

మహజాతర విజయవంతం అయినందుకు సీతక్కను సి ఎం రేవంత్ రెడ్డి ,,అసెంబ్లీస్పీకర్,,,ఆర్థికమంత్రి,,పొంగులేటి,,ఆర్థికమంత్రి శాలువతొ సన్మానించారు, మేడారం సమ్మక్క సారలమ్మ దేవతల పండుగ ప్రసాదం అందరికి పంపిణిచేశారు,,సి ఎం కార్యాలయం అంతా మేడారం జాతరవిశేషాలతొ నిండిపోయింది,,సీతక్కను ప్రశంసలవర్షం కురిపించారు,,మేడారం మహజాతర కీర్తి,,ప్రతిష్టలు ప్రపంచస్తాయికి చేరుకోవడం ఆశామాషి కాదని మంత్రివర్గభేటి అభినందించారు గద్దెల అభివృద్దిపనులు మాత్రం ప్రపంచస్తాయిలొ పంచలనం అయిందన్నారు సీతక్క పట్టుదల కృషి ఎనలేనిదని అభినందించారు,,




# ఆశీర్వదించండి.... అండగా ఉంటా::చౌదరి

- 19వ వార్డు దుమ్ము లేపిన కాంగ్రెస్ అభ్యర్థి జ్యేష్ఠ సత్యనారాయణ చౌదరి ...
- కరోనా టైంలో మీరు చేసిన సేవలు మరువం మండల ప్రజలు.....



**అశ్వరావుపేట:ఫిబ్రవరి08 (డిడి9 వార్త)**

అశ్వారావుపేట మున్సిపాలిటీ 19వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి జ్యేష్ఠ సత్యనారాయణ చౌదరి ప్రచారం హోరెత్తింది. ప్రజల నుంచి విస్తృత స్పందన లభించడంతో ప్రచారం మొత్తం ఉత్సాహంగా సాగింది. మహిళలు, పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారానికి మద్దతు పలికారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను నేరుగా కలుసుకుంటూ, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలను వివరించారు. వార్డ్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఎప్పుడూ ముందుంటామని అభ్యర్థి జ్యేష్ఠ సత్యనారాయణ చౌదరి హామీ ఇచ్చారు. గతంలో లాక్ డౌన్ టైం లో మండలంలో వివిధ గ్రామాలకు మీరు చేసిన సేవలు మాకు ఇంకా గుర్తున్నాయని అవార్డు ప్రజలు ఆయనకు గుర్తు చేశారు. అలాగే మాకు సేవ చేస్తారని ప్రజల నుంచి మంచి స్పందన వస్తుంది. చౌదరి గారు లాంటి వ్యక్తి మా వార్డులో పోటీ చేసినందుకు మేమంతా గర్వపడుతున్నామని ప్రజల మధ్య నుంచి మంచి ఆదరణ లభించడంతో పాటు, "కాంగ్రెస్తోనే అభివృద్ధి సాధ్యం" అనే నినాదాలు మార్మోగాయి. మహిళలు ప్రత్యేకంగా ముందుకు వచ్చి ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. యువత కూడా ఉత్సాహంగా నినాదాలు చేస్తూ ప్రచారానికి ఊపునిచ్చింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు. 19వ వార్డు కాంగ్రెస్ గెలుపు ఖాయమనే నమ్మకం కార్యకర్తల్లో స్పష్టంగా కనిపించింది.



# ఆశుబ్రానికి నిలయం జిల్లా పరిషత్ పాఠశాల విద్యాలయం

- మన ఊరు మనబడి, పేరు గొప్ప ఊరు దిబ్బ
- విద్యార్థులు భోజనానంతరం చేతులు కడుకోవ్కటానికి సైతం నల్ల లేని దుస్థితి
- దీనిపై ఎంఈఓ ను వివరణ కోరదామని చూసిన స్పందించని వైనం

**గుండాల ఫిబ్రవరి 8. (డి డి 9 వార్త)**

గుండాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎక్కడ చూసినా అశుభానికి నిలయంగా దర్శనమిస్తుంది. స్థానిక పాఠశాల హెచ్.ఎం, ఎంఈఓ అయినప్పటికీ ఇక్కడ మాత్రం పరిస్థితి ఏమాత్రం సజావుగా లేదు తిన్న ఆహారంతో పాటు ఇతర మిగిలిన పదార్థాలను పాఠశాల ఆవరణంలోనే విచ్చలవిడిగా పడేయడంతో అక్కడికి వీధి కుక్కలతో పాటు కోతులు అధిక సంఖ్యలో వచ్చి పలుమార్లు విద్యార్థులపై దాడులకు సైతం దిగినాయి . గతంలో పాఠశాల జరుగుతున్న సమయంలోనే తరగతి గదిలోకి కోతులు విద్యార్థులపై దాడి చేసినప్పటికీ గోప్యంగా ఉంచి విద్యార్థులకు చికిత్స అందించారు అయినా తీర్మారని పాఠశాల సిబ్బంది ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు మండల కేంద్రంలోని పాఠశాల పరిస్థితి ఇలా ఉంటే మండలంలో ఉన్న మిగతా పాఠశాల పరిస్థితి ఎలా ఉంటుందో అని మండల ప్రజలు చర్చించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు విద్యాశాఖ అధికారులు గుండాల జిల్లా పరిషత్ పాఠశాల పై దృష్టి సారించి చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత దిగజారి అదుపుతప్పే ప్రమాదం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# నన్ను గెలిపించండి అభివృద్ధి చేస్తా..

- 18వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి చీమకుర్తి సుబ్బారావు ....




**అశ్వరావుపేట: ఫిబ్రవరి08(డిడి 9 వార్త)**

అశ్వరావుపేట మున్సిపాలిటీ కౌన్సిలర్ అభ్యర్థులుగా 15 స్థానాలులో పోటీ చేస్తున్నారు. 18వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా ప్రముఖ లైన్స్ క్లబ్ అధ్యక్షులు సీమకుర్తి సుబ్బారావు పోటీ చేస్తున్నారు కావున మీ యొక్క అమూల్యమైన ఓటు బిజెపి అభ్యర్థి అయిన నేను మీకు హామీ ఇస్తున్నాను 18వ వార్డులో ఇంటింటికి ప్రచారం చేస్తూ పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీటి సమస్యలు, సీసీ రోడ్లు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాలపై 18 వ వార్డుప్రజలకు వాగ్దానం చేసినారు.

గతంలో లైన్స్ క్లబ్ ద్వారా నా సొంత నిధులతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని అలాగే మన వార్డు మీ అందరిని కలుపుకొని అభివృద్ధి బాటలు వేద్దామని మీరందరూ సహకరించి నన్ను 18 వ వార్డు కౌన్సిలర్గా బిజెపి కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే మీకు అభివృద్ధి ఏమిటో చూపిస్తానని మాట ఇచ్చినారు.




# 9వ డివిజన్ బి జె పి, అభ్యర్థి మచ్చ విశ్వాస్ గెలుపు బాటలో

**డిడి9వార్త / రామగుండం ఫిబ్రవరి 9:**

రామగుండం బి జె పి, 9వ డివిజన్ అభ్యర్థి మచ్చ విశ్వాస్ గెలుపుకు ముందంజలో ఉన్నాడు డివిజన్ ప్రజల ఆశీర్వాదంతో తన సత్త చాటుకొనున్నాడు యువకుడు రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తిగ సుపరిచితుడు అందరి అభిమానం చురగొన్న నాయకుడిగా ఈ కార్పొరేషన్ ఎన్నికల్లో తన సత్తా చాట్టుకోనున్నాడు.



# శుభకార్యానికి హజరైన కాంగ్రే సునేత మడేపూర్ణిమ

- **చిన్నారి నాగశ్రీని దీవించిన పెద్ద లు,,మడేపూర్ణిమ,,**
- **గుండెబోయిన నాగమని-వీర న్న ఇంట్లోశుభకార్యానికి హజరై**
- **ఆదివాసీల ఇండ్లలో ఆడంబ రంగా పండుగ,,**

**ఏటూరునాగారం క్రైం డిడి9వార్త ఫిబ్రవరి08**

ఏజెన్సీలోని గ్రామాలలో ఆది వాసీల ఇండ్లలొ శుభకార్యాలకు హజరయి ఆశీర్వదిస్తున్నారు, ములుగుజిల్లా కాంగ్రేసుపార్టీ సీనియర్ నాయకురాలు ములుగుజిల్లాతొ పాటు కొత్తగూడెం జిల్లాలోని పినపాక మండలంలొ పర్యటించారు గుండెబోయిననాగమణివీరన్న ఇంట్లొ శుభకార్యం జరిగిందివాళ్ల కూతురు నాగశ్రీకి మడెపూర్ణిమ,, నూతన వస్త్ర ఫల పుష్ప అలంకరణ చేసిన : ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ చేశారు గుండెబోయిన నాగమణి వీరన్న దంపతుల కుమార్తె కు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం జానంపేట గ్రామంలో నూతన వస్త్ర ఫల పుష్ప అలంకరణ ఘనంగా జరిగింది ఈ కార్యక్రమాన్ని ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ నాగశ్రీని ఆప్యాయంగా దగ్గరికి తీసుకుని తనకి నూతన వస్త్రాలు ఫల పుష్ప అలంకరణను ఘనంగా నిర్వహించారు వారి తల్లిదండ్రులతో కలసి చిన్నారిని ఆశీర్వదించి చిన్నారి నాగశ్రీ బావి జీవితంలో బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించినారు ఈ సందర్భంగా తల్లిదండ్రులు తమ పిల్లల్ని మంచి ప్రేమాను రాగాలతో ప్రేమిస్తూ ఉన్నత శిఖరాలకు మార్గదర్శకంగా ఉండాలని విద్యావంతులను చేసి సమాజంలో ఉన్నత స్థానంలో నిలబెట్టెందుకు కృషి చేయాలని సూచించారు ఈ సందర్భంగా ఆత్మీయతతొ కోరినారు ఆదివాసీలను కలుసుకోవడం పాడిపంటలు ఏవిధంగా ఉన్నాయి మనవాల్లంతా బాగున్నార, అనియెగక్షేమాలు అడిగితెలుసుకున్నారు మడెపూర్ణిమ అంటె భూపతిపురం మాజీ సర్పంచు ఎట్టివెంకట నర్సయ్య కూతరనడంతొ అందరు గుర్తుపట్టారు చిన్నప్పటిజ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు,

# ప్రమాదవశాత్తు రైలు ఢీకొని గోవిందాపురం (ఎల్ )గ్రామవాసి మృతి

**బోనకల్,ఫిబ్రవరి08,(డిడి9 వార్త):**

మండల కేంద్రంలోని ఆర్ఓబి వద్ద రైలు పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన బోనకల్ రైల్వే స్టేషన్ సమీపంలో ఈ ఘోరం జరిగింది. స్థానికులు తెలిసిన వివరాల ప్రకారం గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన ఇరుగు నాగేశ్వరరావు(65)బోనకల్ నుంచి తన స్వగ్రామమైన గోవిందాపురం (ఎల్)వెళ్లేందుకు పట్టాలు దాటుతుండగా ఖమ్మం నుంచి విజయవాడ వైపు వెళ్తున్న ఇంటర్సిటీ ఎక్స్ప్రెస్ వస్తుండడంతో అక్కడే పట్టాలపై ఆగిపోయాడు,కానీ తన వెనుక నుంచి విజయవాడ వైపు నుంచి ఖమ్మం వైపుగా వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ రైలును గుర్తించకపోవడంతో ఆ రైలు వేగంగా ఢీ కొట్టింది,ఈ ప్రమాదంలో నాగేశ్వరరావు మృతదేహం 20 మీటర్ల దూరం వరకు శరీర భాగాలు తల చేయి తెగిపడి అక్కడికక్కడే మృతి చెందారు.మృతుడి భార్య కరోనా సమయంలో మృతి చెందింది, ప్రస్తుతం ఆయనకు ఇద్దరు కుమారులు ఉన్నారు,రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.నాగేశ్వరరావు మృతదేహాన్నిచూసేందుకు వచ్చిన గ్రామ సర్పంచ్ మందా కరుణా,పలువురు గ్రామస్తులు, బంధువులు మృత దేహాన్ని చూస్తూ కన్నీటి పర్యంతమయ్యారు.



# కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

- **అభ్యర్థులను గెలిపించండి.. పట్టణాన్ని అభివృద్ధి చేస్తా.**
- **హస్తం గుర్తుకే ఓటు..అభివృద్ధి నా బాధ్యత.**
- **ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు.**

**డిడి9వార్త / రామగుండం ఫిబ్రవరి 9:**

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సమయం దగ్గర పడుతుండటంతో పెద్దపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార పర్వం ఉధృతమైంది, ఇందులో భాగంగా ఆదివారం ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు వార్డు వార్డునా సుడిగాలి పర్యటన చేస్తూ కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ పర్యటనలో ఆయన 3వ వార్డు అభ్యర్థి మొలుగూరి కమల్, 5వ వార్డు గుజ్జుల కుమార్, 10వ వార్డు అక్కపల్లి సుజాతక్రాంతి కుమార్, 11వ వార్డు పూదరి అనూషమహేందర్, 19వ వార్డు నల్లాల పద్మ, 20వ వార్డు బండి రమ్యకృష్ణ, 22వ వార్డు ఉప్పు స్వరూపరాజు, 25వ వార్డు బూత్కూరి జానవి, 26వ వార్డు సుధమల్ల అమ్రేష్, 30వ వార్డు సాజిదా భానులతో పాటు ఇతర అభ్యర్థుల తరపున ఇంటింటికీ తిరుగుతూ,గడప గడపకు కాంగ్రెస్ సంక్షేమ పథకాలను వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే బాధ్యతను ఓటర్లు తీసుకుంటే, పట్టణాన్ని సకల సౌకర్యాలతో అభివృద్ధి చేసే పూర్తి బాధ్యతను తాను భుజాన వేసుకుంటానని హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రైతు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు,

రూ.10 ఆరోగ్యశ్రీ ,జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయిలో వైద్యం,బస్సు డిపో, బైపాస్ రోడ్డు మరియు సన్న బియ్యం వంటి పథకాలు కాంగ్రెస్ పార్టీ విజయానికి బాటలు వేస్తాయని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలో పెద్దపల్లి నియోజకవర్గానికి అత్యధిక నిధులు కేటాయింపు చేసుకొని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు.గత బీఆర్ఎస్ పాలనలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ,ఇప్పుడు ఎన్నికల కోసం వచ్చే విపక్షాల మాయమాటలను నమ్మవద్దని,ఫిబ్రవరి 11న జరిగే పోలింగ్‌లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి పట్టణ వికాసానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఈ భారీ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు, మహిళలు మరియు యువత పెద్ద ఎత్తున పాల్గొని అభ్యర్థులకు మద్దతుగా నినాదాలు చేస్తూ ప్రచార వాతావరణాన్ని హోరెత్తించారు.



# సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై డైరెక్టర్లు, జీఎంలకు వినతి

**మంథని, ఫిబ్రవరి 08 (డిడి 9 వార్త);**

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై కొత్తగూడెంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. వెంకన్న డైరెక్టర్లు, జీఎంలను కలిసి వినతిపత్రాలు సమర్పించారు.

ఆర్జీ-30లో కాంట్రాక్ట్ ఆఫీస్ బాయ్స్ టెండర్లలో ఏడుగురు కార్మికులను కుదించడాన్ని నిలిపివేయాలని, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ టెండర్లలో కార్మికుల సంఖ్యను తగ్గించకుండా యథావిధిగా పాత పద్ధతిలోనే టెండర్లు కొనసాగించాలని డైరెక్టర్ ఎల్.వి. సూర్యనారాయణ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఆర్జీ-3 సెక్యూరిటీ కార్మికులకు ఖాకీ యూనిఫాం అందజేయాలని కోరారు.

నర్సరీ టెండర్లలో సిఎంపిఎఫ్, కనీస వేతనాలు, బోనస్, వైద్య సదుపాయాలు వంటి చట్టబద్ధ హక్కులు అమలయ్యేలా టెండర్లు పిలవాలని డైరెక్టర్ పి.పి. కొప్పుల వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. భూపాలపల్లి సులభూ కార్మికులకు, ఆర్జీ-3లోని ఓసిపి-2 సి గ్రూపు కాంట్రాక్ట్ కార్మికులకు రావాల్సిన లాభాల వాటా రూ.5,500ను వెంటనే చెల్లించాలని, సింగరేణి వ్యాప్తంగా ఉన్న 213 మంది సులభూ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వి.డి.ఏ ఏరియర్స్‌ను చెల్లించాలని జీఎం సివిల్ ధనసరి వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎన్. సంజీవ్‌తో పాటు కార్మికులు రాకేష్, సంఘర్ష్ తదితరులు పాల్గొన్నారు.



# బీఆరెస్‌కు గుడ్‌బై చెప్పిన సీనియర్ నాయకులు – కాంగ్రెస్‌లో చేరిక

**మంథని, ఫిబ్రవరి 08 (డిడి 9 వార్త):**

బీఆరెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ మదాడి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కేటి అనంత రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారితో పాటు రెడ్డి సంఘం మాజీ అధ్యక్షులు ఎంఎస్ రెడ్డి, రామడుగు మారుతి, రాదంటి శంకర్ కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం ఎంతో సంతోషకరమని తెలిపారు. మంథని పట్టణంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి వారు ముందుకు రావడం అభినందనీయమన్నారు. పేద, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాల అభివృద్ధి కోసం వారి అనుభవం, సలహాలు వినియోగించుకుంటూ ముందుకు సాగుతామని చెప్పారు. రానున్న రోజుల్లో రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా పనిచేస్తామని వెల్లడించారు.

# కొమురవెల్లి మల్లన్న స్వామి పట్నాల పూజలో తొట్ల తిరుపతి యాదవ్ పాల్గొనం



**మంథని, ఫిబ్రవరి 08 (డిడి 9 వార్త):**

రామగిరి మండలం రామయ్యపల్లె గ్రామంలో మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య స్వగృహంలో నిర్వహించిన శ్రీ కొమురవెల్లి మల్లన్న స్వామి పట్నాల పూజ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లన్న స్వామిని ప్రత్యేకంగా పూజించిన ఆయన, స్వామి ఆశీర్వాదంతో ప్రజలంతా సుభిక్షంగా, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12న జరిగే సమ్మెను జయప్రదం చేయండి!

**పెద్దపల్లి బ్యూరో ఫిబ్రవరి 08 (డిడి 9 వార్త):**

కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా, కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు 2026 ఫిబ్రవరి 12న నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం (ఐఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో ఎన్‌టీపీసీలో సమ్మె పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్ మాట్లాడుతూ, నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను విస్మరించి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికులపై మరణ శాసనం విధించిందని విమర్శించారు. 2026 ఏప్రిల్ 1 నుంచి ఈ నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని, వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఎనిమిది గంటల పని విధానాన్ని యథావిధిగా కొనసాగించాలని, కాంట్రాక్ట్ మరియు అవుట్‌సోర్సింగ్ కార్మికులందరికీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు ఇవ్వాలని కోరారు. కార్మికుల కనీస వేతనాన్ని రూ.26,000గా ప్రకటించి, 2016 అక్టోబర్ 26న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో 50 కోట్ల మంది కార్మికులు ఉన్నా, కేవలం 7 కోట్ల మందికే కార్మిక చట్టాలు అమలవుతున్నాయని తెలిపారు.

మిగిలిన 43 కోట్ల మంది కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ చట్టాలు అమలు చేయాలని, కనీస పెన్షన్ రూ.9,000గా ప్రకటించాలని మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్




చేశారు. నాలుగు లేబర్ కోడ్ల రద్దు కోసం జరిగే ఫిబ్రవరి 12 సమ్మెలో ఎన్‌టీపీసీ కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు గుండు రాజన్న, దుర్గం రవీందర్, దండు రమేష్, చెట్టు పెల్లి రాజు, ముత్యాల నాగరాజు, తమ్మినవేరి మల్లేష్, ఉప్పులేటి వసంత్, రామటంకి రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

కృతజ్ఞతలతో చిలుక శంకర్ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం (ఐఎఫ్‌టీయూ) జిల్లా కమిటీ



# ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడిన లేబర్‌కు సకాలంలో సహాయం

**మంథని, ఫిబ్రవరి 08 (డిడి 9 వార్త):**

గంగపూరి సమీపంలో మంథని నుంచి సిద్ధపల్లి వైపు సిమెంట్ బ్రిక్స్ లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి పొలంలోకి దూసుకెళ్లిన సంఘటన జరిగింది. ఈ ప్రమాద సమయంలో అదే మార్గంలో ప్రయాణిస్తున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు వెంటనే అక్కడ ఆగి పరిస్థితిని పరిశీలించారు. పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుని జేసీబీని రప్పించి, ట్రాక్టర్ కింద ఇరుక్కున్న లేబర్‌ను క్షేమంగా బయటకు తీయడంలో కీలక పాత్ర పోషించారు. అనంతరం గాయపడిన వ్యక్తికి మెరుగైన వైద్యం అందేలా మంథని ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్‌తో ఫోన్‌లో మాట్లాడి, అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు.

# CM కప్ జిల్లా స్థాయి చెస్ పోటీలో ముత్తారం విద్యార్థినికి ద్వితీయ బహుమతి

**మంథని, ఫిబ్రవరి 08 (డిడి 9 వార్త):**

ఈరోజు ఫిబ్రవరి 8, 2026న నిర్వహించిన పెద్దపల్లి జిల్లా సీఎం కప్ గేమ్స్‌లో భాగంగా, పెద్దపల్లిలోని అమర్ నగర్ గాయత్రి కాన్వెంట్ స్కూల్‌లో జరిగిన జిల్లా స్థాయి చెస్ పోటీల్లో ముత్తారం మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల 8వ తరగతి విద్యార్థిని చిప్ప విఘ్నస ప్రతిభ కనబరిచింది. తనదైన ప్రత్యేక శైలిలో ఆడిన చిప్ప విఘ్నస, పెద్దపల్లి జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతిని కైవసం చేసుకుని జిల్లా స్థాయిలో విజయకేతనం ఎగరవేసింది. ఈ విజయంతో ఆమె తెలంగాణ రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు ఎంపికైంది.

గర్వించదగ్గ పోటీ తత్వంతో, అనన్య సామాన్యమైన ప్రతిభ ప్రదర్శించిన చిప్ప విఘ్నసను పాఠశాల ప్రిన్సిపాల్ డా. కేసరి సంతోష్ కుమార్, పీడీ సావనపల్లి స్వప్న తో పాటు పాఠశాల సిబ్బంది అభినందించారు.



# ప్రచారంలో దూసుకెళ్తున్న ఇండిపెండెంట్

**జనగామ ఫిబ్రవరి 8 (డిడి9) వార్త**

జనగామ మున్సిపల్ ఎన్నికల్లో 27వ వార్డు నుండి శివసేన పార్టీ బలపరిచిన ఇండిపెండెంట్ (గ్యాస్ సిలెండరు గుర్తు) అభ్యర్థి మంగశంకర్ వార్డు ప్రచారంలో దూసుకెళ్తున్నాడు

27వ వార్డులోని సమస్యలపై మాట్లాడుతూ అక్కడి వార్డు ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని,

అలాగే నాణ్యమైన రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీరు,విధి దీపాలు,పేదల సంక్షేమం వంటి అంశాలలో పారదర్శకంగా పనిచేస్తానని. వార్డులోని విద్యార్థులకు కావలసిన EWS, CAST, INCOM, RESDENT వంటి సర్టిఫికెట్లు కోసం ప్రత్యక్షంగా సహకరిస్తానని

వాటితో పాటు కేంద్రా రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే నిధులు వార్డు అభివృద్ధికి పారదర్శకంగా వినియోగిస్తానని

అర్హులైన ప్రతి పేదవారికి ఇల్లు రేషన్ కార్డులు మరియు పెన్షన్ల కొరకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా వార్డులోని ప్రజలందరూ చూపుతున్న ప్రేమాభిమానాలకు రుణపడి ఉంటానని తెలిపారు





## దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న తొట్ల తిరుపతి యాదవ్

**మంథని, ఫిబ్రవరి 08 (డిడి 9 వార్త):**

రామగిరి మండలం నాగేపెల్లి గ్రామంలో తొట శ్రీనివాస్ దశదిన కర్మ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపాద కాలనీలో కుర్ర లింగయ్య ఎన్నికల ప్రచారం



**మంథని, ఫిబ్రవరి 08 (డిడి 9 వార్త):**

1వ వార్డు శ్రీపాద కాలనీ కౌన్సిలర్ అభ్యర్థి కుర్ర లింగయ్య ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శ్రీపాద కాలనీలో ఐటీ అండ్ ఇండస్ట్రీస్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కాలనీలో ఇంటింటా తిరిగి ప్రజలను కలుసుకుని, కుర్ర లింగయ్యకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. స్థానిక సమస్యలపై ప్రజలతో మాట్లాడి, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



## విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పుట్ట మధుకర్–శైలజ దంపతులు పాల్గొనం

**మంథని, ఫిబ్రవరి 08 (డిడి 9 వార్త):**

మంథని మున్సిపల్ పరిధిలోని హనుమాన్ నగర్‌లో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న స్వయంభు పాండవుల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్, శైలజ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు స్వయంభు పాండవుల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. మహోత్సవం విజయవంతంగా జరగాలని, ప్రజలందరికీ శుభఫలితాలు కలగాలని ఆకాంక్షించారు.

## 16 వ వార్డు సత్యవరపు లక్ష్మీ ప్రసన్న ఎన్నికల ప్రచారం ముమ్మరం

**అశ్వరావుపేట:ఫిబ్రవరి08 (డిడి9 వార్త)**

అశ్వారావుపేట మున్సిపాలిటీ 16వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిని శ్రీమతి సత్యవరపు లక్ష్మీ ప్రసన్న గారు తన మద్దతుదారులతో కలిసి వార్డులో విస్తృతంగా పర్యటించారు. వార్డులోని ప్రతి షాపును సందర్శించి వ్యాపారస్తుల, ప్రజల మద్దతు కోరారు. లక్ష్మీ ప్రసన్న గారి భర్త బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు గా సంపూర్ణ మరియు వ్యాపారస్తుడిగా మంచి పేరు ఉంది. ఆయన సర్వతో వార్డులోని అన్ని వ్యాపార సముదాయాలు మరియు షాపులను సందర్శించి, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ అభ్యర్థిగా సత్యవరపు లక్ష్మీ ప్రసన్న గారికి వ్యాపారస్తుల నుండి, వార్డు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది.

అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని, వార్డు పురోభివృద్ధే లక్ష్యంగా ప్రచారం సాగుతోంది.

అశ్వారావుపేట మున్సిపాలిటీలోని మొత్తం 22 వార్డుల్లోనూ బిఆర్ఎస్ అభ్యర్థులు ఘనవిజయం సాధించి, క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా ప్రచార పర్వం కొనసాగుతోంది.

**మన ఓటు - కారు గుర్తుకే..**

వార్డు అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం మనందరి మద్దతు సత్యవరపు లక్ష్మీ ప్రసన్న గారికి తెలుపుదాం. భారీ మెజారిటీతో గెలిపించుకుందాం. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు నారం రాజశేఖర్ , మోటూరు మోహన్, మోహన్ రెడ్డి, చందా లక్ష్మీ నరసయ్య, కాసాని చంద్రమోహన్, జూపల్లి పద్మజ, రమణారావు, మండల అధ్యక్షులు జుజ్జురి వెంకన్న బాబు, మరియు మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, మొదలైన వారు పాల్గొన్నారు.




# ప్రజల ప్రాణాలు పోతున్న పట్టించుకోరా!

- చలనం లేని రైల్వే అధికారులు
- రైల్వే ట్రాక్ దాటడానికి ప్రాణాలు కోల్పోతున్న మండల వాసులు
- ఇప్పటికైనా అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడండి

అయ్యా రైల్వే అధికారులారా,మండల ప్రజాప్రతినిధులారా... జర మమ్మల్ని పట్టించుకోండి.మా మొర ఆలకించి అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడండి అంటూ బోనకల్ మండల ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,వైరా,జగ్గయ్యపేట ప్రధాన రహదారిపై నిర్మిస్తున్న రైల్వే వంతెన నిర్మాణంతో బోనకల్ మండలం రెండుగా చీలిపోవాల్సివచ్చింది. రైల్వే గేటుకు ఉత్తరాన ఉన్న 18 గ్రామాల ప్రజలు గేటు దాటేందుకు నానా అవస్థలు పడాల్సివస్తోంది.మండల కేంద్రానికి రావాలంటే అనేక ఇబ్బందులు పడుతు తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్న పరిస్థితులు నెలకొన్నాయి.



**బోనకల్,ఫిబ్రవరి08,(డిడి9 వార్త):**

బోనకల్ మండల కేంద్రంలో 2014 లో వైరా, జగ్గయ్యపేట ప్రధాన రహదారిపై రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనుల వలన మండల కేంద్రం రెండు ముక్కలుగా చీలిపోయింది.రైల్వే గేట్ కు ఉత్తరం వైపు ఉన్న 18 గ్రామాల ప్రజలు మండల కేంద్రంలో ఉన్న తహశీల్దార్ కార్యాలయం,మండల పరిషత్ కార్యాలయం,ఐకేపీ కార్యాలయం వివిధ బ్యాంకులకు వెళ్లాలంటే రైల్వే గేట్ దాటి వెళ్లవలసి వస్తుంది.ఇటీవల 3వ రైల్వే లైన్ నిర్మాణం పూర్తి అయి రైలు రద్దీగా నడుస్తున్నాయి ,ఇది ఇలా ఉండగా ఆదివారం కూలీ పనులకు వెళ్లి వస్తు గేటు దాటుతున్న క్రమంలో గోవిందాపురం ఎల్ గ్రామానికి ఇరుగు నాగేశ్వరరావు రైలు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు,అతనితో పాటు మండలానికి చెందిన మరి కొంతమంది ఇదే సంఘటన ప్రాంతంలో గేట్ దాటుతుండగా మృత్యువాత పడ్డ సంఘటనలు ఎన్నో ఉన్నాయి,మండలానికి చెందిన పలువురు నాయకులు రైల్వే శాఖ ఉన్నతాధికారులకు అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఎన్నోసార్లు వినతి పత్రం ఇచ్చిన రైల్వే శాఖ వారు ఏ మాత్రం ఉలుకు పలుకు లేకుండా ఉంటూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని మండల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు,పాదచారులు బ్రిడ్జిపై రెండు కిలోమీటర్ల దూరం నడవలేక రైల్వే ఓవర్ బ్రిడ్జి గుండా రైలు పట్టాలు దాటి వెళ్తుంటారు.ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి అండర్ బ్రిడ్జి నిర్మాణంపై దృష్టి పెట్టి త్వరగతిన అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకొని తమ కష్టాలు,ప్రజల ప్రాణాలు కాపాడాలని వారు కోరుతున్నారు. అండర్ బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడండి: మాజీ సర్పంచ్ షేక్ వజీర్ అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలని మాజీ సర్పంచ్ షేక్ వజీర్ రైల్వే అధికారులను కోరారు,గత 30 సంవత్సరాలుగా స్థానికంగా నివసిస్తున్నాం. రైల్వే వారు బ్రిడ్జి నిర్మాణం చేపట్టడంతో స్టేషన్ రావినూతల వాసులు అటువైపు ఉన్న ప్రభుత్వ కార్యాలయాలకు, బ్యాంకులకు,వైద్యశాలకు వెళ్లాలంటే బ్రిడ్జిపై రెండు కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తుంది.ప్రస్తుతం మూడో రైల్వే లైన్ నిర్మాణం కూడా నిర్మించడంతో రైల్వే గేట్ దాటేందుకు పాద చారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు,మరి కొంతమంది ప్రాణాలు కోల్పోతున్నారు,ఇప్పటికైనా తక్షణమే అధికారులు చొరవ చూపి అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి.

# త్వరలో పల్లా రామకోటయ్య విజ్ఞాన కేంద్రం ప్రారంభిస్తాం – పల్లా కొండలరావు

- **పల్లా రామకోటయ్య సంస్మరణ సభలో పాల్గొన్న నాయకులు,జర్నలిస్టులు**



**బోనకల్,ఫిబ్రవరి08,(డిడి9 వార్త):** చొప్పకట్లపాలెంలో పల్లా రామకోటయ్య విజ్ఞాన కేంద్రాన్ని నడుపుతామని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు ప్రకటించారు.ఆదివారం బోనకల్ మండలం చొప్పకట్లపాలెం గ్రామంలో పల్లెప్రపంచం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పల్లా రామకోటయ్య సంస్మరణ సభ జరిగింది.సంస్థ ఉపాధ్యక్షులు కొండేటి అప్పారావు అధ్యక్షతన జరిగిన సభలో సంస్థ అధ్యక్షులు పల్లా కొండలరావు మాట్లాడుతూ మత సాంప్రదాయం ప్రకారం కాకుండా తన తండ్రికి సంస్మరణ సభ ఎందుకు జరుపుతుందీ పల్లా కొండలరావు వివరిస్తూ పోయినోళ్లందరూ మంచోళ్లని అనేది వారి మంచిని గుర్తుంచుకోవడానికేనన్నారు. తన తండ్రి చేసిన అనేక మంచి పనులను సభలో వక్తలు, బంధువులు వివరించారనీ ఆయనకు ఇష్టమైన మంచి పనులలో మొక్కల పెంపకం, మనుషులలో విజ్ఞానాన్ని పెంపొందించడానికి విజ్ఞాన కేంద్రం నడిపేందుకు పల్లెప్రపంచం ఫౌండేషన్ తరపున క్రుసి చేస్తామని ప్రకటించారు. ఇలా చేయడం వల్ల చొప్పకట్లపాలెంలో తన తండ్రి పేరు కలకాలం గుర్తుండి అందరికీ ఆదర్శంగా నిలపడమే మతపరమైన సాంప్రదాయ కార్యక్రమాల కన్నా గొప్పకార్యక్రమంగా తాను భావించి ఈ కార్యక్రమాలు చేసేందుకు నిర్ణయించామన్నారు. దేవుడి పేరుతో అశాస్త్రీయమైన కార్యక్రమాలు చేయడం కంటే మనిషిలోనే దేవుడిని చూడాలన్నారు. ప్రతి మనిషిలో దేవుడు, దెయ్యం ఉంటారనీ పరిస్తితులను బట్టి మనిషి ప్రవర్తన ఉంటుందన్నారు. తొలుత పల్లా రామకోటయ్య చిత్రపటానికి మేనల్లుడు తాతా వెంకయ్యతో పాటు రామకోటయ్య పార్ధివ దేహాన్ని మోసిన కొండేటి అప్పారావు, రచ్చా మధుసూదన్ రావు, దండమూడి సాంబశివరావు, నెల్లూరి క్రుష్ణయ్య, బోయనపల్లి పున్నయ్యలు పూలమాలవేసి నివాళులర్పించారు. సిపిఎం రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ పల్లా రామకోటయ్య పర్యావరణ ప్రేమికుడు పరిరక్షకుడు, ముందుచూపు కలిగిన వ్యక్తి పల్లా రామకోటయ్య అన్నారు. రామకోటయ్య ఎంతో ముందు చూపు కలిగిన వ్యక్తి, సామాజిక స్పృహ నిండుగా ఉన్న వ్యక్తి అని కొనియాడారు. రామకోటయ్య 93 ఏళ్ల వయసులో కూడా బీపీ, షుగర్ లేకుండా ఎంతో ఆరోగ్యవంతంగా ఉంటూ మరణించటం ఎవరికి సాధ్యం కాదన్నారు. ప్రధానంగా ఆయన పర్యావరణ ప్రేమికుడు కావటమే అంత ఆరోగ్యవంతంగా తన జీవితాంతం గడిపారన్నారు. రామకోటయ్య లాంటి వ్యక్తులు అరుదుగా ఉంటారన్నారు. పల్లా రామకోటయ్య జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శవంతంగా తీసుకొని పనిచేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కోరారు. రామకోటయ్య ప్రకృతి ప్రేమికుడు అన్నారు. అందువల్లనే ఆయన జీవితం ఆరోగ్యవంతంగా కొనసాగిందన్నారు. మండలంలోని మొట్టమొదటగా రైస్ మిల్లు, నూనె మిల్లు ఏర్పాటు చేసి మండల ప్రజలకు సేవలు అందించారన్నారు. రామకోటయ్య విలువలు నేటి తరానికి అవసరం అన్నారు. సిపిఎం జిల్లా నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సాంప్రదాయాలకు భిన్నంగా రామకోటయ్య సంస్మరణ జరపడం దానికి కుటుంబ సభ్యులు అంగీకరించడం అభినందించదగిన పరిణామమనీ ఈ కార్యక్రమాన్ని భిన్నంగా నిర్వహిస్తున్న పల్లె ప్రపంచం ఫౌండేషన్ సంస్థను అభినందిస్తున్నాన్నారు. సమాజం మూఢనమ్మకాలు, విశ్వాసాలతో ముందుకు సాగుతున్న ఈ రోజులలో అందుకు పూర్తి భిన్నంగా పల్లా రామకోటయ్య మృతి కార్యక్రమాన్ని అభ్యుదయ భావాలతో కుటుంబ సభ్యులు నిర్వహించటం అభినందనీయమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు అన్నారు. మనిషి చనిపోగానే అంగరంగ వైభవంగా అనేకమంది ఖర్మకాండలు నిర్వహిస్తున్నారని, కానీ అందుకు విరుద్ధంగా సామాజిక స్పృహ గలిగిన కుటుంబంగా ఆదర్శవంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. కమ్యూనిస్టులు ఏ లక్ష్యాల కోసమైతే పని చేసన్నారో ఆ లక్ష్యాల సాధన కోసం రామకోటయ్య కృషి చేశారని సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాల్ రావు అన్నారు. పల్లా రామకోటయ్య జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం అని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు పారుపల్లి కృష్ణారావు అన్నారు. రామకోటయ్య ప్రకృతి ప్రేమికుడు అన్నారు. ప్రకృతి ప్రేమికుడిగా రామకోటయ్య ఉంటూ సమాజానికి ఆదర్శవంతంగా నిలిచారన్నారు. అటువంటి రామకోటయ్య జీవితాన్ని మనమందరం ఆదర్శంగా తీసుకొని ఆయన చూపిన బాటలో పయనించటమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. తన ఇంటిని ప్రకృతి వనంగా మార్చిన మహోన్నతమైన వ్యక్తి రామకోటయ్య అన్నారు. విలువలకు నీతి నిజాయితీకి రామకోటయ్య నిలువెత్తు నిదర్శనం అన్నారు. ప్రతి వ్యక్తి జ్ఞానవంతంగా ఎదగాలని అప్పుడే అతను ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఆ విధంగా రామకోటయ్య ప్రకృతి ప్రేమికుడిగా ఎదిగారని రిటైర్డ్ టీచర్ టీ.ఎల్.నరసయ్య అన్నారు. రామకోటయ్య జీవితం అంటేనే ప్రతి ఒక్కరికి ఆదర్శవంతం అన్నారు. పాలకులే ప్రకృతిని ధ్వంసం చేస్తుంటే రామకోటయ్య ఆ ప్రకృతిని కాపాడటం కోసం తన జీవితాంతం కృషి చేశారన్నారు. రామకోటయ్య లాంటి వ్యక్తి మరణం ప్రకృతికి ప్రధానంగా తీరని లోటు అన్నారు. ప్రజల నమ్మకాన్ని రామకోటయ్య చూపిన బాటను వమ్ము చేయకుండా ప్రకృతి పరిరక్షణ కోసం పని చేస్తానని చొప్పకట్లపాలెం సర్పంచ్ కాటేపల్లి అశ్వని తెలిపారు. పల్లా రామకోటయ్య నేత్రాలను దానం చేసినందుకు అభినందిస్తూ కుటుంబసభ్యులకు నేత్రనిధి నిర్వాహకులు సర్టిఫికెట్ అందించారు. డిసిసిబి మాజీ చైర్మన్ ఉమ్మనేని కోటయ్య, సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, మధిర డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు పాపినేని రామనర్సయ్య, సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్, టిడిపి నాయకులు తన్నీరు రవి, నేత్ర నిధి నిర్వాహకులు చిలకలపాటి హనుమంతరావు, టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, జర్నలిస్టులు కోటపర్తి శ్రీనివాసరావు, దేగల వేలాద్రి, బి.ఆర్.ఎస్ నాయకులు తన్నీరు పుల్లారావు, కంభంపాటి అమూల్య, మండేపూడి నరేష్, బయన్న బాబు, బొప్పాల అజెయ్ కుమార్, బోయినపల్లి అంజయ్య, బోయనపల్లి పున్నయ్య, కాంగ్రెస్ నాయకులు బంధం శ్రీనివాసరావు, రామకోటయ్య బంధువులు, స్నేహితులు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రామకోటయ్య కుటుంబ సభ్యులు బంధువులు స్నేహితులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ 28 వార్డులో ఎమ్మెల్యే పర్యటన

**జనగామ ఫిబ్రవరి8( డిడి9) వార్త**

జనగామ పట్టణ పరిధిలోని , 28,వ మున్సిపల్ వార్డుల్లో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) తరపున పోటీ చేస్తున్న మున్సిపల్ కౌన్సిలర్లకు ఓటు వేసి గెలిపించాలని పట్టణ ప్రజలను కోరారు.పట్టణ అభివృద్ధి లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి, పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నా.





# కాంగ్రెస్ కి మద్దతు ప్రకటించిన మధిర బార్ అసోసియేషన్

**మధిర,ఫిబ్రవరి08,(డిడి9 వార్త):** మధిర సమగ్రాభివృద్ధి కోసం మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటిస్తున్నట్లు మధిర బార్ అసోసియేషన్ ప్రకటించారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లాయర్లు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మధిర శరవేగంగా అభివృద్ధి సాధిస్తుందని వారు తెలిపారు.ముందుగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు మాట్లాడుతూ మధిర అభివృద్ధి కోసం మేధావులంతా కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకాలని ఆయన కోరారు,మధిర మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించేందుకు వచ్చిన మధిర అసోసియేషన్ కి ఆయన అభినందనలు తెలిపారు. మధిర కోర్టు నిర్మాణానికి 25 కోట్ల రూపాయలు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంజూరు చేశారని ఆయన తెలిపారు. మధిర అభివృద్ధి కోసం రాజకీయాలకతీతంగా మద్దతు ప్రకటించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బోజెడ్ల పుల్లారావు,హైకోర్టు న్యాయవాది శేషగిరిరావు సీనియర్ న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు,వాసిరెడ్డి వెంకటేశ్వరరావు,కట్టా పూర్ణచంద్రరావు కావూరు రమేష్,నంబూరి జనార్దన్ రావు,నెల్లూరి రవి,తూములూరి సంధ్య,అబ్రహం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం ఎన్‌టీపీసీ ఆధ్వర్యంలో ఆరోగ్య మేళా

- **ఈకో పార్క్ రోడ్డులో నిర్వహించిన ఆరోగ్య మేళాలో పాల్గొన్న ఉద్యోగులు, కుటుంబ సభ్యులు**

**పెద్దపల్లి బ్యూరో, ఫిబ్రవరి 08 (డిడి9 వార్త):** ఎన్‌టీపీసీ రామగుండం ఆధ్వర్యంలో ఆరోగ్యం, శారీరక దృఢత్వం, కుటుంబ సంక్షేమాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఫిబ్రవరి 8, 2026న ఈకో పార్క్ రోడ్ - ప్రతిపాదిత ఆరోగ్య పథ్ వద్ద వెల్‌నెస్ మేళా (ఆరోగ్య మేళా) నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్ అండ్ టీ) చందన్ కుమార్ సమంతా, డీఎంఎస్ అధ్యక్షురాలు రాఖీ సమంతా ప్రారంభించి, సమగ్ర ఆరోగ్యానికి అంకితమైన ఈ కార్యక్రమానికి శుభారంభం చేశారు. ఉదయం 6:30 గంటల నుంచి ప్రారంభమైన ఈ మేళాలో ఎన్‌టీపీసీ ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. యోగా, జుంబా సెషన్లు, ఫిట్‌నెస్ గేమ్స్, వెల్‌నెస్ స్టాల్స్, వీధి నాటకం, సంగీత కార్యక్రమాలు, పిల్లల కోసం పోస్టర్ ప్రదర్శన, ఆరోగ్యకరమైన ఆహార కౌంటర్లు వంటి కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఇవి ఆరోగ్యకర జీవనశైలిపై అవగాహన పెంపొందించడంలో కీలకంగా నిలిచాయి. ఈ ఆరోగ్య మేళా ద్వారా ఆరోగ్యవంతమైన శరీరం, ఆనందమైన మనస్సు, బలమైన సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ఎన్‌టీపీసీ రామగుండం తన నిబద్ధతను మరొకసారి చాటింది.



## మొక్కజొన్నలో కాండం తొలిచే పురుగు, కత్తెర పురుగులను నివారించుకోగలరు

- -మండల వ్యవసాయ శాఖ అధికారి సీతారాం రెడ్డి

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 8,( డి డి 9 వార్త )**

తిరుమలాయపాలెం మండలంలోని వివిధ గ్రామాల్లో మొక్కజొన్న పంటను కత్తెర పురుగు కాండం తొలిచే ఆశించిన ట్లయితే తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి సీతారాం రెడ్డి రైతులకు సూచించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొక్కజొన్నలో కత్తెర పురుగు మరియు కాండం తొలిచేపురుగు ఆశించినట్లు గమనించడం జరిగిందని తెలిపారు. మొక్కజొన్న పంటలో కాండం తొలిచే పురుగు ఆశించినట్లయితే ఆకులను తొలుస్తూ లోపలికి ప్రవేశించి, కాండం లోపల గుజ్జును తిని 'చావు మొవ్వ'ను ఏర్పరుస్తాయి. మొదటి దశలో ఆకులపై చిన్న చిన్న రంధ్రాలు లేదా తెల్లటి చారలు కనిపిస్తాయి. రెండవ దశలో లార్వాలు కాండం లోపలికి ప్రవేశించి, కాండం లోపల గుజ్జును తింటాయి, దీని వల్ల మొక్క పైభాగం చనిపోతుంది, దీనివల్ల మొక్కలు గిడసబారి, చనిపోతాయి లేదా పొత్తుల సైజు తగ్గి దిగుబడి తగ్గుతుంది. పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే, కాండం చివరలో కార్బోఫ్యూరాన్ 3% ఎకరాకు 3 కేజీలు లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4% జి ఆర్ ఎకరాకు 7.5 కేజీలు వేయాలి లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ./లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయవచ్చు. అదే విధంగా మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించినట్లయితే కత్తెర పురుగు యొక్క మొదటి దశ లార్వాలు ఆకులోని పత్రహరితాన్ని తినడం వల్ల ఆకులపై తెల్లటి పొర ఏర్పడుతుంది. రెండు మరియు మూడో దశ లార్వాలు ఆకుసుడులలో ఉండి రంధ్రాలు చేసుకుంటూ తినడం వల్ల విచ్చుకున్న ఆకుల్లో వరుసగా రంధ్రాలు ఏర్పడతాయి. ఎదిగిన లార్వాదశలో ఆకులను బయట నుండి లోపలి వైపుకు తినేస్తాయి. కత్తెర పురుగు నివారణకు స్పైనోసాడ్ 0.3 మిల్లీలీటర్లు లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే క్లోరంట్రానీలిప్రోల్ 0.3 మిల్లీలీటర్లు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి లేదా ఎకరానికి 10 కిలోల తవుడు రెండు కిలోల బెల్లం రెండు మూడు లీటర్ల నీరు కలిపి ఈ మిశ్రమాన్ని 24 గంటలు పులియబెట్టి, దీనికి 100 గ్రాములు తయోడికార్బ్ మందును కలిపి విషపు ఎర తయారు చేసుకోవాలి. ఈ విషపు ఎరను మొక్క సుడిలో ఉదయం లేదా సాయంత్రం వేసుకోవడం వల్ల ఎదిగిన లార్వాలను నియంత్రించవచ్చని తెలిపారు.



## జనగామ జనం కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారు:మార్కెట్ చైర్మన్



**జనగామ ఫిబ్రవరి8(డిడి9) వార్త**

ఈరోజు జనగామ మున్సిపల్ 8వ వార్డు (వికాస్ నగర్, దుర్గమ్మ కాలనీ) కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఎర్ర రజిని వరప్రసాద్ *గారి గెలుపు కోసం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ శామీర్ పేట గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ *బనుక శివరాజ్ యాదవ్*కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ గంగం నరసింహారెడ్డి, శామీర్ పేట గ్రామ సర్పంచ్ గణిపాక వనిత మహేందర్ సీనియర్ నాయకులు సర్వాల నర్సింగరావు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాడగొండ కృష్ణారెడ్డి సీనియర్ నాయకులు ఎరవెల్లి ఆనందం, బాల్నే సుధాకర్, బత్తుల లక్ష్మీనారాయణ, సిద్ధిరాజ్ యాదవ్, మధు, సాదాం చిన్న, కమలాకర్ , తాండ్ర ప్రవీణ్, రమణ, రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు పృథ్వీ రాజ్, ప్రకాశ్ యాదవ్, రాజు, మహిపాల్ మరియు వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు...

## మంథని మున్సిపల్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం...

- రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**మంథని, ఫిబ్రవరి 08 (డిడి 9 వార్త):**

మంథని పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరపున నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంథని మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు అభ్యర్థి కుర్ర లింగయ్య, 2వ వార్డు అభ్యర్థి నూకల కమల్, 9వ వార్డు అభ్యర్థి మారుపాక నిహారిక, 13వ వార్డు అభ్యర్థి ఎల్లంకి వంశీ వార్డుల్లో ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.

**కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం**

ప్రచారంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీతోనే పట్టణాభివృద్ధి సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పట్టణ అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించి అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు.

**మంథని పట్టణ అభివృద్ధికి హామీ**

రానున్న రోజుల్లో మంథని పట్టణాన్ని



మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చిన ఆయన, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించి మంథని మున్సిపల్‌లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడం ద్వారా పట్టణ సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.



## పల్లా రామకోటయ్య జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శవంతంగా తీసుకోవాలి

- ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వేలాద్రి

**బోనకల్,ఫిబ్రవరి08,(డిడి9 వార్త):**

ఆదివారం మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో పల్లెప్రపంచం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్ట్ పల్లా కొండలరావు తండ్రి ప్రకృతి ప్రేమికుడు పల్లా రామకోటయ్య సంస్మరణ సభ జరిగింది. సంస్థ ఉపాధ్యక్షులు కొండేటి అప్పారావు అధ్యక్షతన జరిగిన సభలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వేలాద్రి, ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొని ఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా వేలాద్రి మాట్లాడుతు పర్యావరణ ప్రేమికుడు, పరిరక్షకుడు పల్లా రామకోటయ్య అన్నారు. పల్లా రామకోటయ్య జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శవంతంగా తీసుకొని పనిచేయాలని సూచించారు. రామకోటయ్య నేత్రదానం చేసి మరి కొంతమందికి చూపును ప్రసాదించడం ఆదర్శనియం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు మందా సత్యానందం, కోశాధికారి షేక్ బాజీ షరీఫ్, సభ్యులు మాగి ముకేష్, తగరం రమేష్‌లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే వార్డు సమగ్రాభివృద్ధి: దుద్దిల్ల శ్రీను బాబు

- 13వ వార్డు అభ్యర్థి ఎల్లంకి మధుకర్ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం

**మంథని, ఫిబ్రవరి 08 (డిడి 9 వార్త):**

మంథని మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఎల్లంకి మధుకర్ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించాయి. 13వ వార్డు ఇన్చార్జి అయిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం ఆధ్వర్యంలో ఈ ప్రచార కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ముఖ్య అతిథిగా పాల్గొని, జిల్లా నాయకులతో కలిసి వార్డులో ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దుద్దిల్ల శ్రీను బాబు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీతోనే వార్డు సమగ్రాభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధి



కారంలోకి వచ్చిన తర్వాత పట్టణాలు, వార్డుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు. 13వ వార్డులో మౌలిక వసతులు, త్రాగునీరు, రహదారులు, పారిశుధ్యం వంటి సమస్యల పరిష్కారానికి ఎల్లంకి మధుకర్ సమర్థంగా పనిచేస్తారని అన్నారు. ఎల్లంకి మధుకర్ వ్యక్తిగత కార్యదక్షత, ప్రజలతో సన్నిహిత సంబంధాలు, సేవాభావం వార్డు అభివృద్ధికి ఉపయోగపడతాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించి, వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ నాయకులు, కార్యకర్తలు, వార్డు వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదివాసి న్యాయ కళాశాల కోసం దీక్షలు చేస్తుంటే ఆదివాసి ఎమ్మెల్యేలు నిద్రపోతున్నారా...



- **జీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర.**

**ఫిబ్రవరి 8 డిడి 9 వార్త వెంకటాపురం.**

ఆదివారం నాడు వెంకటాపురం మండల కేంద్రంలో జిఎస్పి మండల కమిటీ సమీక్ష సమావేశంలో జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెమ్ సాయి దొర మాట్లాడుతూ 5వ షెడ్యూల్ ఏరియాలో ఆదివాసుల భూ భాగమైన భద్రాచలం కేంద్రంగా ఆదివాసి న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని భద్రాచలం ఐటిడి ఎదురుగా ఆరు రోజుల నుండి దీక్షలు కొనసాగిస్తుంటే స్థానిక ఎమ్మెల్యే నిమ్మకు నీ రెట్టినట్లుగా ఎవరు వస్తున్నారు అది ఆదివాసి చట్టాలకు ఆదివాసి జాతికే అవమానంగా ఉన్నదని ఆయన మండిపడ్డారు భద్రాచలం కేంద్రంగా ఆదివాసి న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని జిఎస్పి 2000 సంవత్సరం నుండి పోరాటం చేస్తుంటే ఏ ఒక్క ఆదివాసి ఎమ్మెల్యే కూడా ఎందుకు మద్దతు పలుకుతా లేరు అసెంబ్లీలో ఎందుకు మాట్లాడటం లేదు మీరు నిజమైన ఆదివాసి ఎమ్మెల్యేలు అయితే అసెంబ్లీలో మాట్లాడాలని ఆయన ఘాటుగా విమర్శించారు భూమిపై నీటిపై అడవిపై సర్వహక్కులు ఆదివాసీలకే ఉంటాయని ఐక్యరాజ్య సమితి చెబుతున్నప్పటికీ ఈ నీచమైన రాజకీయ పార్టీల వల్ల ఆదివాసి ఎమ్మెల్యేలు కుంటి పడిపోయారని ఆయన మండిపడ్డారు ఏ రోజైనా అసెంబ్లీలో ఆదివాసి చట్టాలను అమలు చేయాలని అసెంబ్లీలో ఎందుకు మాట్లాడలేకపోతున్నారు రాజకీయ పార్టీల నాయకుల కాళ్ళ కిందనే బ్రతుకుతున్నారా ఆదివాసి అని చెప్పుకొని ఆదివాసి చట్టాలకే కోట్లు కొడుతున్నారా మీ జాతిని కాపాడుకోలేనప్పుడు రాజీనామాలు చేయవలసిందేనని ఆయన మండిపడ్డారు . ఆదివాసి న్యాయ కళాశాల ఏర్పాటు కోసం ఒక ప్రత్యేకమైన కమిటీని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ సమావేశంలో అనిల్,సురేష్ బాబు,మోహన్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల ఆరోగ్యమె లక్షంగా పనులు...!!

- **జాతర పరిసరాలలో చేపట్టిన పనులు,,,**
- **జాతర పరిసరాలు,,రోడ్లన్నీ పరిశుభ్రం,,,**
- **చెత్త,,చెదారం తొలగింపు,, బ్లీచింగు చల్లడం,, పినాయిల్ స్ప్రే**
- **డి పి ఓ ఆద్వర్యంలోపనులను పరశీలించిన అధికారులు,,,**
- **కలెక్టర్ ,,దివాార్ టి ఎస్ ఎస్పీ కేకన్ ప్రశంసలు ,,**
- **సీతక్క సైతం ఈసారి పనులు బాగున్నాయనె,,,**

**ఏటూరునాగారం క్రైం**



**డిడి9వార్త ఫిబ్రవరి 08**

ఈసారీ మాత్రం మేడారంలో పారిశుధ్యపనులు బాగున్నాయని అందరు ప్రశంసలు, భక్తులు అధికంగా వచ్చారు ఈక్రమంలో జాతర ఏరుయను ఎనిమిది విభాగాలుగా చేసిపనులు చేపట్టారు, డి పి ఓ వెంకయ్య ఆద్వర్యంలో పంచాయితీ అధికారులు డి ఎల్ పి ఓ లు,,,డి పీ ఓ లు పంచాయితీ కార్యదర్సులు ఓకొకరు ఓకొక ఏరుయను పర్యవేక్షన చేశారు పారిశుద్యకార్మికులతొ పనులుచేయించారు, గతంలొకంటె ఈసారికార్మికులను అధికంగా ఏర్పాటు చేశారు,,చెత్తా,,చెదారాన్ని బస్తాల్లోకి ఎత్తిట్రాక్టర్లలొ వేసి ఊరిబయట అడవిలొ పడవేసి కాలబెట్టారు,, గద్దెలు,,జంపన్నవాగు,,కొత్తూరు,,కొంగలమడుగు,,చిలకలగుట్ట,,ఆర్టీసిబస్టాండు,,ఏరియలలో కూలీలు పనులుచేశారు అంతెకాకుండా దుర్వాసన రాకుండా బ్లీచింగుచల్లారు ఈగలు,,దోమలు ప్రబలకుండా ఫినాయిల్ స్ప్రెచేశారు, జాతరముగిసిన అనంతరం కూడాభక్తులు బాగావస్తున్నారు పారిశుద్యపనులు బాగున్నాయని చాలాకష్టంతొ కూడుకున్న పనులని కలెక్టర్ టి ఎస్ దివాకర్ ,,ఎస్పీ కేకన్ అధినందించారు,,జాతరపరిసరాలలొ పర్యటించిన మంత్రిసీతక్క సైతం ఈసారీ బాగాకష్టపడి పారిశుద్య పనులు చేయించడం అభినందనీయ మన్నారు

# అశ్వారావుపేటలో బిఆర్ఎస్ పార్టీలోకి యువత వెల్లువ

- **మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సమక్షంలో చేరికలు**
- **ఏఎస్ఆర్ నగర్ యువత చేరిక**

**అశ్వారావుపేట:ఫిబ్రవరి08 (డిడి 9 వార్త)**

అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో భారత రాష్ట్ర సమితి (BRS) పార్టీకి యువత నుంచి భారీ మద్దతు లభిస్తోంది. పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులైన ఏఎస్ఆర్ నగర్ (ASR Nagar) కు చెందిన పలువురు యువకులు ఆదివారం పార్టీలో చేరారు.

ఏఎస్ఆర్ నగర్‌కు చెందిన భగవాన్, ఓమ్స్ షేర్ సింగ్, ఓమ్స్ సుమన్ లు మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలోకి వచ్చిన యువకులకు మెచ్చా నాగేశ్వరరావు గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. యువత రాజకీయాల్లో చురుగ్గా పాల్గొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ.. కెసిఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, సెంట్రల్ లైటింగ్, ఆర్టీవో ఆఫీస్, డిగ్రీ కళాశాల లాంటివి అశ్వారావుపేట మున్సిపాలిటీ అవ్వటానికి కారణమైన,మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు నాయకత్వంపై నమ్మకంతోనే తాము బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం, పార్టీ విజయాల కోసం నిరంతరం శ్రమిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జుజ్జూరు వెంకన్న బాబు, సంక ప్రసాదు, జూపల్లి రమణారావు, కోటగిరి సీతారాం స్వామి, మోహన్ రెడ్డి, జక్కుల రాంబాబు, కొల్లి రవికిరణ్, సంపూర్ణ, నారం రాజశేఖర్, మోటూరు మోహన్, గడిపర్తి వెంకటేశ్వరరావు, వగెల పూజ, గోపాలకృష్ణ, రాజా రమేష్, ప్రకాష్ మాస్టర్ మరియు స్థానిక నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# భద్రాద్రి రామయ్య సన్నిధిలో పీవో తనయుడి అన్నప్రాసన



- **శాస్త్రోక్తంగా వేడుక నిర్వహించిన అర్చకులు**
- **దర్శనానంతరం ప్రత్యేక పూజలు చేసిన రాహుల్ దంపతులు**

**భద్రాచలం, ఫిబ్రవరి 08 డిడి9 వార్త**

భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి వారి దివ్య క్షేత్రంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి (పీవో) బి. రాహుల్ తనయుడు అద్రుత్ ఆవన్ అన్నప్రాసన వేడుక ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పీవో రాహుల్, మనిషా రాహుల్ దంపతులు తమ జేష్ట పుత్రుడితో కలిసి ఆలయానికి చేరుకోగా, దేవస్థానం పర్యవేక్షకులు, అర్చక స్వాములు వారికి ఘనస్వాగతం పలికారు.

**శాస్త్రోక్తంగా అన్నప్రాసన:**

దేవస్థాన ఆవరణలో అర్చక స్వాముల మంత్రోచ్ఛారణల మధ్య అద్రుత్ ఆవన్ అన్నప్రాసన క్రతువును శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం పీవో దంపతులకు వేద ఆశీర్వచనం అందించి, స్వామివారి వరి వట్టం అందజేశారు.

**ప్రత్యేక పూజలు:**

అన్నప్రాసన అనంతరం రాహుల్ దంపతులు గర్భాలయంలోని మూలవరులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే లక్ష్మీ తాయారమ్మ, శ్రీ ఆంజనేయ స్వామి వార్లను దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ.. భద్రాద్రి రామయ్య సన్నిధిలో తన కుమారుడికి అన్నప్రాసన జరగడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ వేడుకలో భద్రాచలం ఎమ్మెల్యే సతీమణి ప్రవీణ,డాక్టర్ రేపాక సాత్విక, మాధవి, దేవస్థాన అర్చకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు భద్రాచలం తహసిల్దార్ కార్యాలయంలో 'ప్రజావాణి'

- **అందుబాటులో ఉండనున్న అన్ని శాఖల అధికారులు**

**భద్రాచలం, ఫిబ్రవరి 8 డిడి9 వార్త**

భద్రాచలం తహశీల్దార్ కార్యాలయంలో నేడు సోమవారం ఫిబ్రవరి 09 'ప్రజావాణి' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రేపు ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు.

మండల స్థాయిలోని అన్ని శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన వినతులను నేరుగా అధికారులకు అందజేయవచ్చని ఆయన సూచించారు. అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి ఈ వేదికను మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ కోరారు.



# మంటల్లో స్కూల్ బస్సు దగ్ధం



**చిట్యాల ఫిబ్రవరి 7 (డి డి 9 వార్త )**

చిట్యాల మండలం చల్లగరిగ గ్రామానికి చెందిన రైజింగ్ సన్ స్కూల్ బస్సు శనివారం రోజు జూకల్ గ్రామం వద్ద బస్సులో షార్ట్ సర్క్యూట్ జరిగి అంతర్గత మంటలు చెలరేగాయి. విద్యార్థులను వారి గ్రామాలకు తీసుకెళ్తున్న క్రమంలో జూకల్ సమీపంలోకి రాగానే బస్సు ఇంజిన్ నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే డ్రైవర్ అప్రమత్తమై విద్యార్థులను కిందకు దింపడంతో త్రుటిలో వారికి ప్రాణాపాయం తప్పింది. మంటలు వేగంగా వ్యాపించడంతో బస్సు పూర్తిగా కాలిపోయింది. ప్రమాదం నుంచి విద్యార్థులు సురక్షితంగా బయటపడటంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. . నిబంధనల మేరకు 15 ఏళ్లు దాటిన వాహనాలను కాలం చెల్లినవిగా పరిగణిస్తారు. ఆ లెక్కన చాలావరకు కాలం చెల్లిన స్కూల్ బస్సులు తిరుగుతున్నాయి. వాహనాల కండీషన్, కాలుష్యం, సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పదిహేనేళ్లు దాటిన తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రయాణికుల రవాణా కోసం వినియోగించరాదు. పిల్లల కోసం నడిపే వాహనాల విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. కానీ ఏళ్లుగా కాలం చెల్లిన బస్సులు తిరుగుతూనే ఉన్నాయి. తమిళనాడు, మహారాష్ట్ర, ఢిల్లీ వంటి రాష్ట్రాలో తక్కువ ధరల్లో పాత బస్సులను కొనుగోలు చేసి వాటిని ఇక్కడ స్కూల్ బస్సులుగా మార్చేస్తున్నారు. వాహనాల జీవితకాలన్ని ప్రామాణికంగా తీసుకొని ఫిట్నెస్ పరీక్షలను నిర్వహించాల్సిన మోటారు వాహన తనిఖీ అధికారులు పట్టించుకోవడం లేదు.

# ఉద్యోగులకు నగదు రహిత వైద్యం అందించాలి

- **ఉపాధ్యాయుల సర్వీసు రూల్స్ విడుదల చేయాలి**
- **పీఆర్సీని అమలు చేయాలి - చావ రవి డిమాండ్**



**బోనకల్,ఫిబ్రవరి08,(డిడి9 వార్త):**

అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయులు, ఉద్యోగులకు హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్యం అందించాలని, పిఆర్సీ నివేదికను వెంటనే తెప్పించుకుని సంఘాలతో చర్చించి సమంజసమైన ఫిట్మెంట్ 2023 జులై 1 నుండి అమలు చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి డిమాండ్ చేశారు.

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఆళ్ళ హనుమంతరావు కుటుంబాన్ని పరామర్శించేందుకు మండలంలోని పెద్ద బీరవల్లి వచ్చిన సందర్భంగా సంఘ కార్యకర్తలతో జరిగిన సమావేశంలో చావ రవి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తాత్సారం చేస్తున్నారని తప్పుబట్టారు. 2024 మార్చి నుండి రిటైరైన ఉద్యోగుల బకాయిలు చెల్లించాలని, పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలని, డిఎ వాయిదాలను విడుదల చేయాలని కోరారు. నూతన రాష్ట్రపతి ఉత్తర్వులు 2018 కి అనుగుణంగా ఉపాధ్యాయుల సర్వీసు నిబంధనలను రూపొందించి డిఈఒ, డిప్యూటీ ఇఒ, ఎంఈఒ తదితర పర్యవేక్షణ అధికారుల పోస్టులు భర్తీ చేయడం ద్వారా విద్యా శాఖలో నెలకొన్న సంక్షోభాన్ని నివారించాలని కోరారు. టెట్ మినహాయింపు విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని అర్హత మార్కులను తగ్గించి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, నాయకులు హనుమంతరావు, కృష్ణారావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# భద్రాద్రిలో అంగరంగ వైభవంగా గోదావరి నదీహారతి

- **భాను సప్తమి వేళ భక్తిపారవశ్యంలో మునిగిన గోదావరి తీరం**
- **జై శ్రీరామ నామస్మరణతో మారుమోగిన కరకట్ట**
- **భక్తులకు కనువిందు చేసిన 108 దీపాల వెలుగులు**

**భద్రాచలం, ఫిబ్రవరి 08 (డిడి9 వార్త)**

దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచల దివ్యక్షేత్రంలో భాను సప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం గోదావరి నదీహారతి వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. సూర్య భగవానుడికి అత్యంత ప్రీతిపాత్రమైన ఈ రోజున, గోదావరి మాతకు పురోహితులు వేద మంత్రోచ్చారణల మధ్య హారతులు సమర్పించారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచనల మేరకు దేవస్థానం ఈవో దామోదర్ రావు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

భక్తిమయం.. గోదావరి తీరం

సాయంత్రం 5 గంటల నుంచే గోదావరి కరకట్ట భక్తుల కోలాహలంతో కిటకిటలాడింది. సరస్వతి శిశు మందిర్ విద్యార్థులు ఆలపించిన భక్తి గీతాలు, భజనలతో తీరం మార్మోగింది. భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామవజ్జల రవికుమార్ ఆధ్వర్యంలో ఈ హారతి ఘట్టం శాస్త్రోక్తంగా సాగింది. ముందుగా గణపతి పూజ నిర్వహించి, అనంతరం సీతారామచంద్రస్వామికి 12 సార్లు, గోదావరి మాతకు 21 సార్లు వివిధ రకాల హారతులను సమర్పించారు.

ఆకర్షణీయంగా దీపోత్సవం

హారతికి ముందు భక్తుల చేత 108 ప్రమిదలతో 'జై శ్రీరామ్' ఆకృతిలో దీపోత్సవం నిర్వహించడం విశేషం. శ్రీరామ అష్టోత్తర శతనామావళి పఠిస్తుండగా భక్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. లోక కల్యాణార్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో స్థానికులతో పాటు దేశ విదేశాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పునీతులయ్యారు.

ప్రసాద వితరణ కార్యక్రమం

అనంతరం భక్తులకు పులిహోర, శనగలు ప్రసాదంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి భద్రాచలం బట్టల వర్తక సంఘం వారు పూజా సామాగ్రిని సమకూర్చగా, పి.వి.ఎస్.ఎన్ రెడ్డి కుటుంబ సభ్యులు ప్రసాద వితరణ చేశారు. ఈ వేడుకలో తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, జి.పి.ఈ.ఓ శ్రీనివాసరావు, పురోహితులు సురేష్ వర్మ, పవన్ కుమార్ వర్మ, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మరియు భక్తులు పాల్గొన్నారు.

